---

గాజులు ఘుల్లు మన్నవే పిల్ల గుండెలు ఝుల్లు మన్నవే..

అబ్బబ్బో మావా అదిరింది బావ ఈ చందమామ అడిగేసే మావో ...

నీ చేతి గాజులు ఘుల్లుమన్నవే పిల్ల ఘుల్లుమన్నవే పిట్ట నడుము సత్తెమ్మ ||2||

నీ కాలి మువ్వల్లో సైగలున్నవే ||2|| చాటుగ వచ్చి సరసం ఆడమన్నవే

సేనొల్ల సేనొల్ల సేనొల్లరో ఆకతాయి సిన్నోడా సేనోల్లరో మాటకారి సిన్నోడా

మా ఊరోల్లతో నాకు మాటొస్తది మాటొస్తది మావా మాటొస్తది

నీ చేతి గాజులు ఘుల్లుమన్నవే పిల్ల ఘుల్లుమన్నవే పిట్ట నడుము సత్తెమ్మ

నీ పాల బుగ్గ సిరిమల్లె మొగ్గ నా చేత గిల్లాలని ఉబలాటమే

నీ లేత నడుము సంపంగి వనము ఓసారి తాకాలని ఆరాటమే

ఏం పిల్ల మాటాడవు ఓ ఎర్రవోని ఎంకటమ్మ ఏం పిల్ల మాటాడవు

ఏం పిల్ల ఎదురీయవు ఈ చిందులేసే చిన్నోడికి ఏం పిల్ల ఎదురీయవు

నా పాలబుగ్గ గోరింక గిల్లే నా లేత నడుము నెలవంక అడిగే ఇంకేదో ఇమ్మంటే ఇచ్చేస్తలే

అరె నీ చేతి గాజులు ఘుల్లుమన్నవే పిల్ల ఘుల్లుమన్నవే పిట్ట నడుము సత్తెమ్మ

సేనొల్ల సేనొల్ల సేనొల్లరో ఆకతాయి సిన్నోడా

నీ తీపి ముద్దు సరిహద్దులొద్దు పోతుంది పొద్దు ఊరించొద్దె

నీ కౌగిలింత ఓ పాల పుంత కసరొద్దె కాంత చేరే చెంత

బాలమని బాలామనీ బాలమని కబురేందో చెప్పరాదే బాలమని

బాలమని బాలామనీ బాలమని మనసేందో విప్పరాదే బాలమని

నా తీపి ముద్దు రాచిలక కిద్దు నా కౌగిలింత మరుమల్లె కిద్దు మిగిలింది నీదేలే ఎల్లెల్లెల్లోయ్

నీ చేతి గాజులు ఘుల్లుమన్నవే పిల్ల ఘుల్లుమన్నవే పిట్ట నడుము సత్తెమ్మ

నీ కాలి మువ్వల్లో సైగలున్నవే ||2|| చాటుగా వచ్చి సరసం ఆడమన్నవే || సేనొల్ల సేనొల్ల ||



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org